# 'మహాలక్ష్మి'తో మహిళలకు మేలు

■ ఆర్టీసీ అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమీక్ష

మెదక్ అర్బన్, డిసెంబర్ 12 : మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మెదక్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షా, ఆర్టీసీ డీఎం సుధ, అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన, రక్షణ లభిస్తాయన్నారు. 'మహాలక్ష్మి' మహిళలకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు మెదక్ డిపో పరిధి 72,812, నర్సాపూర్ డిపో పరిధిలో 26,419 మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని బస్ డిపోల్లో మరుగుదొడ్లు, డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆరు బయట మూత్ర విసర్జన చేసేవారికి ఫైన్ వేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. డిపో వద్ద హోటల్ యజమానులు హోటళ్లలోనే మరుగదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మెదక్ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్చారం, డిసెంబర్ 12: మండలంలోని సంగాయిపేటకు చెందిన మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి బాలమణి (68) మెదక్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు ఎమ్మెల్యే సునీతారెడ్డి మంగళవారం సంగయ్యపేటకు చేరుకొని మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ మేఘమాల, ఎంపీపీ మంజుల, సీడీసీ మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, డీసీఎంఎస్ జడ్పీటీసీ రమేశ్, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, సుజాతా, ఉమాదేవీ, ఎంపీటీసీలు ఎల్లయ్య, కవిత, వేమారెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, వెంకట్‌గౌడ్, వడ్ల ప్రభాకర్, రవితేజారెడ్డి, సంతోశ్‌రావు ఉన్నారు.

# 'పేట' సీహెచ్‌సీలో ఆరోగ్యశ్రీ సేవలు

రామాయంపేట, డిసెంబర్ 12 : రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, మెడికల్ సూపరింటెండెంట్ మణికంఠ, వైద్యులు సుప్రియ, జయలక్ష్మి సూచించారు. రామాయంపేట సీహెచ్‌సీలో రాజీవ్ ఆరోగ్యశ్రీని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్కరికీ వైద్యసేవలకు ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ఖర్చు చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెడ్ నర్సులు మరియా, సరోజ ఉన్నారు.

# చిరుత ఉన్నది.. జాగ్రత్తగా ఉండాలి

■ బుజ్రాన్‌పల్లి గ్రామస్తులతో ఎఫ్ఆర్వో వికాస్ సమావేశం

పెద్దశంకరంపేట, డిసెంబర్ 12 : మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి గ్రామ శివారులో చిరుత సంచరిస్తున్నదని గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ సూచించారు. మంగళవారం బుజ్రాన్‌పల్లి గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులతో మాట్లాడి పలు సూచనలు, సలహలు చేశారు. పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని, గుంపుగా వెళ్లాలని సూచించారు. చిరుత కనిపిస్తే అటవీశాఖ అధికారులు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, సర్పంచ్ బూదెమ్మవిఠల్ పాల్గొన్నారు.

# చిన్నారికి 'యంగ్‌స్టార్స్' ఆర్థికసాయం




హరిణి తండ్రికి ఆర్థికసాయం అందజేస్తున్న కౌన్సిలర్ వనజ

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 12 : మెదక్ పట్టణానికి చెందిన చిన్నారి హరిణి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. చిన్నారి హరిణి వైద్యచికిత్సకు యంగ్‌స్టార్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ రాగి వనజ రూ.21,500 ఆర్థికసాయాన్ని మంగళవారం హరిణి తండ్రి రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో యంగ్‌స్టార్స్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

పాపన్నపేట, డిసెంబర్ 12 : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. కొత్తపల్లికి చెందిన గౌరీగారి అనంతరాములుగౌడ్(62) మంగళవారం పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. కుమారుడు సతీశ్‌గౌడ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై గాలయ్య తెలిపారు.

# పరీక్షలకు సిద్ధం చేయాలి

■ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేపట్టాలి
■ వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి
■ జిల్లా విద్యాధికారి రాధాకిషన్

పెద్దశంకరంపేట/ అల్లాదుర్గం, డిసెంబర్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో రాధాకిషన్ గణితశాస్త్ర ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతి సోపానాల ప్రకారం విద్యార్థులకు సులభరీతిలో విద్యాబోధన చేయాలనిసూచించారు. నెలవారీ టెస్టులకు సంబంధించిన పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అధికారులు సూచించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని డీఈవో తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు తీసుకొని, ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో సీఎంవో సతీశ్, సుదర్శనమూర్తి, ప్రవీణ్, ప్రసన్నకుమార్, హెచ్‌ఎంలు వెంకటేశం, విఠల్, కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగరాణి ఉన్నారు.



అల్లాదుర్గం : ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

**వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి**

విద్యార్థులను రానున్న వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ఇందులో భాగంగా మెరుగైన విద్యాబోధనకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న టెక్నాలజీ వినియోగించుకోవాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. అల్లాదుర్గం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీఈవో రాధాకిషన్ హాజరై ఉపాధ్యాయులకు విద్యాబోధనపై సూచనలు, సలహాలు ఇచ్చారు. చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకున్నప్పుడే, వారికి పాఠ్యాంశాలు అర్థమవుతాయన్నారు. తరగతి గదిలోనే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఏఎంవో సుదర్శన్, సీఎంవో సతీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిజాంపేట : నందిగామలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీవో



రామాయంపేట : నిల్వ నీటిని పారబోయిస్తున్న వైద్య సిబ్బంది, ఎంపీపీ, సర్పంచ్

# పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

■ నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలి
■ నందిగామలో డీఎల్పీవో సతీశ్‌కుమార్ పర్యటన

నిజాంపేట/ రామాయంపేట, డిసెంబర్ 12 : గ్రామపంచాయతీల్లో నిరంతరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని పంచాయతీ కార్యదర్శులకు డీఎల్పీవో సతీశ్‌కుమార్ సూచించారు. 'మొబైల్ ఇన్‌స్పెక్షన్'లో భాగంగా నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. పారిశుధ్య పనులు, డంపింగ్ యార్డు, నర్సరీ, డ్రైనేజీ, వైకుంఠధామం పరిశీలించి మాట్లాడారు. ప్రజలు ఇంటి వద్దనే చెత్తను తడి, పొడిగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. డంపింగ్ యార్డులో తడి చెత్తతో తయారు చేసే కంపోస్ట్ ఎరువులను ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలకు వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గిస్తూ పరిసరాల శుభ్రతకు కృషి చేయాలని గ్రామస్తులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంతోపాటు గ్రామపంచాయతీని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ ఉన్నారు.

**దోమల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎంపీపీ భిక్షపతి**

రామాయంపేట మండలంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎంపీపీ నార్సింపేట భిక్షపతి అన్నారు. రామాయంపేట పట్టణంతోపాటు తండాల్లో దోమల నివారణకు హైపోక్లోరైడ్ రసాయనాలను పారిశుధ్య కార్మికులతో పిచికారీ చేయించి, నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. చలికాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా స్వచ్ఛత పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. నిల్వ నీటితో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు వేడి పదార్థాలు తినాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, కార్యదర్శి, ఉప సర్పంచ్ దీపక్‌రెడ్డి, ఇమ్మానియేల్ ఉన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అవినీతి

■ మెదక్ పట్టణంలో బీజేపీ నాయకుల నిరసన

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 12 : కాంగ్రెస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహు ఇంట్లో చేపట్టిన ఐటీ దాడుల్లో చరిత్రలోనే భారీస్థాయిలో రూ.290 కోట్ల నగదు దొరకడం ఇదే మొదటిసారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. దీన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో ధీరజ్ ప్రసాద్ సాహు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధీరజ్‌ప్రసాద్ సాహు రెండుసార్లు ఎంపీగా ఓడినప్పటికీ రాజ్యసభకు పంపడం ఎంతవరకు సమంజసమన్నారు. రాహుల్‌గాంధీకి ధీరజ్ ప్రసాద్ సన్నిహితుడు అని, దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అవినీతికి నిదర్శమని, ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏ విధంగా దోచుకుంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరరెడ్డి, పట్టణాధ్యక్షుడు ప్రసాద్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి నల్లాల విజయ్, నాయకులు మధుసూదన్, నాగరాజు, ఎంఎల్ఎన్ రెడ్డి, ఉదయ్, సుధాకర్, సంగీత, ప్రవీణ్, వీణ, లోకేశ్, రాహుల్, సన్నీ, బంటి పాల్గొన్నారు.

# పంటల సాగు నమోదు చేపట్టాలి

కొల్చారం, డిసెంబర్ 12 : జిల్లావ్యాప్తంగా పంటల సాగు వివరాలను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అన్నారు. పోతంశెట్టిపల్లి రైతువేదికలో ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో పంటల సాగు వివరాలను నమోదు చేయాలన్నారు. జిల్లాలో రైతుబంధు, రైతుబీమా అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రైతుభరోసాపై ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా జాబితాలు రూపొందించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.

# ఈకేవైసీకి కాలపరిమితి లేదు

మెదక్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ.) : గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసీకి ఎలాంటి కాలపరిమితి లేదని, ఈకేవైసీ సర్వసాధారణ ప్రక్రియ అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు అన్నారు. ఈకేవైసీ ప్రక్రియలో వినియోగదారు ఆధార్‌తో లింక్ ఉంటే సరిపోతుందని, జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు 98 శాతం ఆధార్ లింక్ ఉందన్నారు. ఈకేవైసీపై గందరగోళానికి గురికావొద్దని, పుకార్లు నమ్మవద్దని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు.



హైదరాబాద్‌లో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

# ఇన్నోవేషన్ మీట్‌లో చిన్నశంకరంపేట 'ఆదర్శ' విద్యార్థులు

చిన్నశంకరంపేట, డిసెంబర్ 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ రీజినల్ మీట్ సమావేశాన్ని హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించారు. చిన్నశంకరంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇన్నోవేషన్‌లో పాల్గొని సెల్‌ఫోన్ నుంచి బోరునీటిని పంపింగ్ చేసే ప్రయోగాన్ని ప్రదర్శించారని హెచ్‌ఎం శ్రీదేవి తెలిపారు.

**IN THE COURT OF THE1st ADDITIONAL DISTRICT JUDGE AT MEDAK**
**O.S.No. 32 of 2022**

Between:
Mary Grace Educational Society and Others ...Plaintiffs
AND
Kolichelma Durgaiah and others ...Defendants

To,
1. Ryakala Bikshapathy S/o. Kistaiah, Age: 40 Years, Occ: Agriculture, R/o. Manoharabad Village Toopran Mandal, Medak District, (Defendant No.4)

Please take notice that the plaintiffs have filed the above case against you and others for Suit for Declaration of Title, Declration of Documents as Null and Void and Perpetual Injuction and the case stands posted to 09-01-2024 for your appearance either in person or through your counsel at 10.30 A.M. If you fail to appear the above Hon'ble Court the matter will be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
**Sd/- G.Kali Prasad,**
Advocate & Notary
Gajwel, Dist: Siddipet, Cell No. 9440493461

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my client Smt. Maddala Jyothirmai, W/o. Maddala Gopal Reddy, Aged about 39 yrs., Occ: Housewife, R/o. H.No. 8-2-293/82NL/208, Plot No. 208, Road No. 10C, New MLA and MP Colony, Greater Hyderabad, Hyderabad, entered into an Agreement of Sale to purchase agriculture land admeasuring Ac. 1-24 1/4 guntas in Sy.No. 156/A2/3/1, situated at Imampur Village, Toopran Mandal, Medak District and bounded by North: Agriculture land of Bakka Srinu, Rama Goud & others, South: Road, East: Agriculture land of Bakka Narasamma, Pocha Goud & others and West: Agriculture land of Manne Sathyanarayana, S/o. Kistaiah with Sri Thumkunta Sanjay, S/o. Thumkunta Yada Goud, Aged about 39 yrs., Occ: Software Engineer, R/o. Plot No. 5/A, C.R.Nagar Colony, New Bowenpally, Secunderabad. And my client paid part of sale consideration to the Thumkunta Sanjay at the time of agreement of sale. And my client is ready to take registration in his favour from Thumkunta Sanjay in respect of above said property. If any person/persons having any objection, right, title, interest or claim against said property they shall notify the same to the undersigned with documentary proof within 15 days, any objections received thereafter shall neither be entertained nor binding on my client who will proceed the registration of sale deed of the said property.

Sd/- **J. VENUGOPALA CHARY,**
MA (Eco), LLB, LLM (ADR), Advocate
R/o. H.No. 4.52/7, Kallakal (V),
Manoharabad (M), Medak Dist.-502 336,
**Cell: 9848925744, 9515941586.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
**NT-314474**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.